సందేశం టైమ్స్
నిజం దాగదు – వార్త ఆగదు
19-01-2026

# జహీరాబాద్ నుంచి మహిళల ఆవిష్కరణలకు ఊపిరి.

**– మహిళా పారిశ్రామికవేత్తలకు ఆర్థిక అండగా నిలుస్తాం : డా. ఎ. చంద్రశేఖర్**

**సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి (టీ. సంగమేశ్వర్)18జనవరి**



సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ పట్టణంలో మహిళల ఆవిష్కరణలు, వ్యాపార ఆలోచనలకు ప్రోత్సాహం అందించాలనే లక్ష్యంతో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమం శుక్రవారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమాన్ని ప్రారంభించిన మాజీ మంత్రి డా. ఎ. చంద్రశేఖర్ మాట్లాడుతూ, పెద్ద పరిశ్రమలకు పెట్టుబడులు సమకూర్చే సంస్థలు ఉన్నప్పటికీ, చిన్న వ్యాపారాలు ప్రారంభించాలనుకునే వారికి బ్యాంకు లోన్లు, అప్పులే ఆధారమని అన్నారు.పూచీకత్తుగా స్థిరాస్తులు లేని కారణంగా ఎంతో మంచి ఆలోచనలు ఉన్నవారు వ్యాపారం మొదలుపెట్టలేక వెనుకడుగు వేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అలాంటి వారిని దృష్టిలో పెట్టుకుని వ్యాపార రంగంలో తమను తాము నిరూపించుకోవాలనుకునే మహిళలకు ఆర్థికంగా అండగా నిలుస్తామని భరోసా ఇచ్చారు.ఈ సందర్భంగా వై.ఎం.ఎస్.ఎఫ్ సామాజిక పారిశ్రామికవేత్త, మేనేజింగ్ డైరెక్టర్ అస్మా మాట్లాడుతూ, జహీరాబాద్ ప్రాంతంలోని మహిళల్లో ఉన్న నైపుణ్యాలను గుర్తించి వాటిని లాభదాయకమైన వ్యాపారాలుగా మార్చడమే ఈ కార్యక్రమ లక్ష్యమని తెలిపారు. మహిళలు వ్యాపారం ప్రారంభించేందుకు అవసరమైన ప్రతి అంశంపై–మార్కెట్ సాధ్యాసాధ్యాలు, వ్యాపార ప్రణాళిక రచన, వ్యూహాలు వంటి అంశాలపై అవగాహన కల్పించేందుకు ఈ శిక్షణ కార్యక్రమం ఉపయోగపడుతుందని చెప్పారు.ప్రతి మహిళలో వ్యాపార ఆలోచనలు ఉన్నప్పటికీ, అవి వ్యాపారంగా మారే దారి తెలియక చాలామంది వెనుకబడుతున్నారని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని అవసరాలను గుర్తించి, ఆ అవసరాలనే ఆవిష్కరణలుగా మార్చితే మహిళలకు ఉజ్వలమైన భవిష్యత్తు ఉంటుందన్నారు. స్థానిక పరిశ్రమలకు అనుగుణంగా వ్యాపారాలు ప్రారంభిస్తే స్థిరమైన ఆదాయం సాధ్యమవుతుందని తెలిపారు. త్వరలో అన్ని పరిశ్రమల యజమానులను సంప్రదించి, మహిళలకు తమ సంస్థల్లో వ్యాపార అవకాశాలు కల్పించాలని కోరతామని, అలాగే నిష్టు ప్రాంతంలో మహిళా ఆధారిత పరిశ్రమల స్థాపనకు పెద్దల దృష్టికి తీసుకెళ్తామని వెల్లడించారు.ఈ కార్యక్రమానికి వివిధ గ్రామాల నుంచి సుమారు 300 మంది మహిళలు హాజరై తమ అభిప్రాయాలను పంచుకున్నారు.ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ చైర్మన్ రామలింగారెడ్డి, మొగుడంపల్లి మండల అధ్యక్షులు మక్సూద్ అహ్మద్, జహీరాబాద్ పట్టణ అధ్యక్షులు కండెం నర్సిములు, న్యాల్కల్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ అధ్యక్షులు అర్షద్ అలీ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ తిరుపతి రెడ్డి, కాంగ్రెస్ నాయకులు ప్రసాద్ రెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, మహిళా నాయకులు మమత చంద్రకళ, స్వరూప, మారుణీ బాయి, చన్ను బీ, మల్లికా రెడ్డి, అరుణ, ఈశ్వరమ్మ, ఆసియా, తుల్జమ్మ తదితరులు పాల్గొన్నారు.

# జీపీఎస్ ట్రాకర్‌తో రాబందు.. గ్రామస్తుల్లో కలకలం

**మెదక్/ అల్లాదుర్గం జనవరి 18(సందేశం టైమ్స్: నారాయణఖేడ్ నియోజకవర్గం ఇంచార్జి అనిల్ కుమార్**



మెదక్ జిల్లా అల్లాదుర్గం బైరాన్ దిబ్బ శివారులో జీపీఎస్ ట్రాకర్‌తో కూడిన రాబందు కనిపించడంతో గ్రామస్తులు భయాందోళనకు గురయ్యారు. రాబందు కాళ్లకు నెంబర్ స్టిక్కర్ ఉండటంతో అటవీ అధికారులకు సమాచారం అందించారు. ఈ రాబందు మహారాష్ట్ర నుంచి వచ్చినట్లు గుర్తించారు. అంతరించిపోతున్న రాబందు జాతిని కాపాడేందుకు జీపీఎస్ ట్రాకర్‌ను ఏర్పాటు చేశారని, ప్రజలు భయపడాల్సిన అవసరం లేదని అధికారులు స్పష్టం చేశారు.

# ట్రైడెంట్ చక్కెర పరిశ్రమ వద్ద కార్మికుల భగ్గుమన్న ఆందోళన

**సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి (టీ. సంగమేశ్వర్)జనవరి 18**



సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ మండలం కొత్తూరు( బి) గ్రామ శివారులోని ట్రైడెంట్ చక్కెర పరిశ్రమ కార్మికులు ఆదివారం ఉదయం పరిశ్రమ గేటు ముందు పెద్ద ఎత్తున నినాదాలు చేస్తూ ఆందోళనకు దిగారు. యాజమాన్యం తమను పనిలోకి తీసుకోకుండా, పెండింగ్‌లో ఉన్న బకాయిలు చెల్లించక కాలయాపన చేస్తోందని కార్మికులు ఆరోపించారు. ఈ ఆందోళనలో కార్మిక సంఘం అధ్యక్షులు హొగ్గెల్లి రాములు, యూనియన్ నాయకులు పాల్గొని మాట్లాడుతూ, సమస్యలను వెంటనే పరిష్కరించకపోతే ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని యాజమాన్యానికి హెచ్చరికలు జారీ చేశారు.

# కార్మికు వ్యతిరేక లేబర్ కోడ్స్ ను ఉపసంహరించుకోవాలి

**– ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలి**
**– సిఐటియు జిల్లా కార్యదర్శి జి సాయిలు**

**సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి (టీ. సంగమేశ్వర్)18జనవరి**

కేంద్ర ప్రభుత్వం ప్రజా వ్యతిరేక విధానాలను విరమించుకోవాలని కార్మికులకు నష్టం చేసే లేబర్ కోర్సును వెంటనే రద్దు చేయాలని ఉపాధి హామీ పథకం యధావిధిగా కొనసాగించాలి అని సిఐటియు సంగారెడ్డి జిల్లా కార్యదర్శి జి సాయిలు అన్నారు ఈ సందర్భంగా కార్మిక కర్షక పోరు యాత్రలో భాగంగా జోగుపేట పుల్కల్, వట్టుపల్లి చౌటకూర్ మండలంలో ప్రచార జాత నిర్వహించారు ఈ సందర్భంగా మాట్లాడుతూ కార్మికులను కర్షకులను పేదలను ఆదుకోవాల్సిన కేంద్ర ప్రభుత్వం వీర్ని నిలువు దోపిడీ చేస్తున్నదని పేదల పొట్ట కొట్టి బడా బాబులైన అదాని అంబానీ కీ దోచిపెడుతున్నారని ఇది చాలా దుర్మార్గం అని అన్నారు గత కొన్ని ఏళ్లుగా పని చేస్తున్న కార్మికులకు ఇప్పటికీ కనీస వేతనం ఈఎస్ఐ పీఎఫ్ సౌకర్యం లేదని కార్మికులకు రక్షణ కల్పించే కార్మిక చట్టాలను రద్దుచేసి కార్మికులను నిలువు దోపిడీ చేసే యజమాన్యానికి బానిసలుగా మార్చే లేబర్ కోడ్స్ ను అమలు తీసుకొస్తున్నారని తక్షణమే వీటిని రద్దు చేయాలని అన్నారు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఎం నరసింహులు మాట్లాడుతూ మహాత్మా గాంధీ గ్రామీణ జాతీయ ఉపాధి హామీ పథకం పేరు మారుస్తూ అనేక రకాల కొర్రెలు



పెడుతున్నారని వంద రోజులు పని కల్పించాల్సిన కేంద్ర ప్రభుత్వం 60 రోజులు తగ్గిస్తూ ఉత్తర్వులు జారీ చేయడం చాలా దుర్మార్గమని, పనిరోజులు తగ్గించడం అంటే పేద ప్రజల పుట్టగొట్టడమే అని తక్షణమే ఉపాధి హామీ పథకాన్ని యధావిధిగా కొనసాగించాలని పేద ప్రజలను ఆదుకోవాలని అలాగే విద్యుత్ సవరణ బిల్లును తక్షణ రద్దు చేసుకోవాలని ప్రజా వ్యతిరేక విధులను తక్షణ గురించి కావాలని లేనిచో పెద్ద ఎత్తున ఉద్యమ చేస్తామని ఫిబ్రవరి 12 దేశవ్యాప్త సమ్మెను విజయం చేయాలని అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు అందోల్ డివిజన్ కార్యదర్శి విద్యాసాగర్, సిఐటియు నాయకులు మల్లేశం హరి శేఖర్ సాయిబాబా సురేష్, యాదగిరి, మహేష్, నరేష్ తదితరులు పాల్గొన్నారు

# మాఘ అమావాస్యకు సంగమేశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు

**పుణ్యస్నానాల్లో పాల్గొన్న నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోల అనుపమ సంజీవరెడ్డి దంపతులు**

**సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి (టీ. సంగమేశ్వర్)18జనవరి సంగారెడ్డి జిల్లా**



నారాయణఖేడ్ నియోజకవర్గ పరిధిలోని మానూర్ మండల బోరంచ గ్రామంలో ఉన్న అతిపురాతన, ప్రసిద్ధి చెందిన శ్రీ శ్రీ శ్రీ సంగమేశ్వర దేవస్థానంలో మాఘ అమావాస్య సందర్భంగా ప్రత్యేక పూజా కార్యక్రమాలు భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా మంజీర నదిలో జరిగిన పుణ్యస్నాన కార్యక్రమంలో గౌరవ నారాయణఖేడ్ శాసనసభ్యులు పట్లోల అనుపమ సంజీవరెడ్డి దంపతులు పాల్గొని, ఆలయంలో ప్రత్యేక అభిషేకాలు, హెూమం, గంగా హారతి కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం స్వామివారి ఆశీస్సులు నారాయణఖేడ్ నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బోరంచ గ్రామ పెద్దలు, భక్తులు, ప్రజలు, ఆలయ కమిటీ సభ్యులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# ఎస్ఐఎస్ఎఫ్--2026 కు అన్ని ఏర్పాట్లు పూర్తి

**– ఈనెల 19న ప్రారంభానికి సిద్ధమైన సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్ 2026.**
**– జిల్లా కలెక్టర్ ప్రావీణ్య**

**సందేశం టైమ్స్:సంగారెడ్డి జిల్లా ప్రతినిధి (టీ. సంగమేశ్వర్)జనవరి 18 సంగారెడ్డి**



దక్షిణ భారతదేశంలో విద్యార్థుల శాస్త్రీయ ప్రతిభను ప్రోత్సహించే ఉద్దేశంతో నిర్వహించనున్న సౌత్ ఇండియా సైన్స్ ఫెయిర్ (ఎస్ఐఎస్ఎఫ్)--2026 కు సంబంధించిన అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయని జిల్లా కలెక్టర్ ప్రావీణ్య తెలిపారు.ఈనెల 19 నుంచి 23 వరకు రామచంద్రపురం మండలం కొల్లూరులోని గాడియం ఇంటర్నేషనల్ స్కూల్ ప్రాంగణంలో ఈ సైన్స్ ఫెయిర్‌ను ఘనంగా నిర్వహించనున్నట్లు ఆమె వెల్లడించారు.దక్షిణ భారతదేశానికి చెందిన తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, తమిళనాడు, కర్ణాటక, కేరళ, పుదుచ్చేరి రాష్ట్రాల నుంచి ఎంపికైన 210 నూతన శాస్త్రీయ ఆవిష్కరణలు ఈ సైన్స్ ఫెయిర్‌లో ప్రదర్శించనున్నట్లు కలెక్టర్ తెలిపారు.బాల శాస్త్రవేత్తలు తమ ప్రతిభను చాటిచెప్పేలా 210 ఎగ్జిబిట్స్ తో పాటు ఎన్ జి ఓల ద్వారా 40 సైన్స్ స్టాల్స్ ను ఏర్పాటు చేస్తున్నట్లుపేర్కొన్నారు.నూతన ఆలోచనలు, పరిశోధనలతో రూపొందిన ఈఆవిష్కరణలు శాస్త్ర సాంకేతికతకు చేయూత నిస్తూ, విద్యార్థుల్లో ఆవిష్కరణాత్మక ఆలోచనలను పెంపొందించేందుకు దోహదపడతాయని కలెక్టర్ పేర్కొన్నారు.ఈ సైన్స్ ఫెయిర్‌ను జనవరి 19న (సోమవారం) ఉదయం 10 గంటలకు రాష్ట్ర మంత్రులు,ప్రజా ప్రతినిధులు,ఉన్నత స్థాయి అధికారులు అధికారికంగా ప్రారంభించనున్నట్లు ఆమె తెలిపారు.సైన్స్ ఫెయిర్‌ను పకడ్బందీ ఏర్పాట్లతో, భద్రత, వసతులు, సందర్శకుల సౌకర్యాల పరంగా అన్ని ఏర్పాట్లు చేసినట్లు కలెక్టర్ పేర్కొన్నారు.ప్రతిరోజూ ఉదయం 9 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు సందర్శకులకు ప్రవేశం కల్పించనున్నట్లు వెల్లడించారు. సైన్స్ ఫెయిర్‌ను అధికారులు, విద్యావేత్తలు, ఉపాధ్యాయ సంఘాల నాయకులు,ఉపాధ్యాయులు, బాల మేధావులు, శాస్త్ర సాంకేతిక అభిమానులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, మీడియా ప్రతినిధులు, ప్రజలు, ఆసక్తి గల ప్రతి ఒక్కరూ ప్రత్యక్షంగా తిలకించి ప్రోత్సహించాలని జిల్లా కలెక్టర్ కోరారు.

# బండయ్యప్ప మఠాధిపతి సోమయ్యప్ప స్వామికి వెంటనే క్షమాపణ చెప్పాలి

**సందేశం టైమ్స్ :**



నారాయణఖేడ్ నియోజకవర్గం ఇంచార్జి (అనిల్ కుమార్)18జనవరి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్ణాటక, మహారాష్ట్ర రాష్ట్రాల్లో విశేష భక్తాదరణ కలిగిన శ్రీ బండయ్యప్ప మఠాధిపతి శ్రీ శ్రీ శ్రీ 108 సోమయ్యప్ప స్వామి గారిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన జూకల్ మాజీ ఎమ్మెల్యే హనుమంతు సిందేలి వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నట్లు రాష్ట్ర వీరశైవ లింగాయత్ లింగ బలిజ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, సంగారెడ్డి జిల్లా ముఖ్య సలహాదారు శ్రీ కట్లోళ్ల మల్లికార్జున పాటిల్ తెలిపారు. వేలాది భక్తులకు బిచ్కుంద మఠంతో ఆధ్యాత్మిక అనుబంధం ఉందని, గతంలో పలుమార్లు మఠానికి వచ్చిన మాజీ ఎమ్మెల్యే ఈ విధంగా మాట్లాడడం సమంజసం కాదన్నారు. శ్రీ బండయ్యప్ప స్వామి మఠాన్ని గాంధీ భవన్‌తో పోల్చడం దురదృష్టకరమని పేర్కొంటూ, మాజీ ఎమ్మెల్యే వెంటనే బహిరంగ క్షమాపణ చెప్పి తన తప్పును సరిదిద్దుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి రాజేశ్వర స్వామి, జిల్లా క్రమశిక్షణ కమిటీ సభ్యులు అశోక్ బాబు, సెక్రటరీలు ప్రభు, సంగమేశ్వర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టులకు ఇంటి జాగాలు ప్రకటించాలి


**– సీఎం రేవంత్ రెడ్డిని కోరిన టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా అధ్యక్షుడు**

**ఖమ్మం, జనవరి 18 : సందేశం టైమ్స్:**

ఖమ్మం నగరంలో నిర్వహించిన సీపీఐ శతాబ్ది ఉత్సవాల సభకు విచ్చేసిన సందర్భంగా, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డిని తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టిడబ్ల్యూజెఎఫ్) ఖమ్మం జిల్లా అధ్యక్షుడు సంతోష్ చక్రవర్తి, వారి బృందం కలిసి వినతి పత్రం సమర్పించారు. సర్దార్ పటేల్ స్టేడియం మైదానంలో, రెండవ గేటు సమీపంలో ముఖ్యమంత్రి సభకు హాజరవుతున్న సమయంలో ఈ భేటీ జరిగింది.ఈ సందర్భంగా సంతోష్ చక్రవర్తి మాట్లాడుతూ, గత మూడు దశాబ్దాలుగా జర్నలిస్టులు ఇంటి స్థలాల కోసం ఎదురు చూస్తున్నారని, గత ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు ఇప్పటికీ అమలుకాలేదని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. ఇప్పటికైనా స్పష్టమైన ప్రకటన చేసి జర్నలిస్టుల గూడు సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని కోరారు. జర్నలిస్టుల వృత్తి భద్రతకు, కుటుంబ స్థిరత్వానికి ఇంటి జాగాలు అత్యవసరమని వినతి పత్రంలో పేర్కొన్నారు.సభకు హాజరవుతున్న తరుణంలో సమయాభావం కారణంగా ముఖ్యమంత్రి ఈ అంశాన్ని సూచన ప్రాయంగా స్వీకరించినట్లు, ఫోటోలకు







కూడా సమయం లేదని సౌమ్యంగా తెలియజేశారని టిడబ్ల్యూజెఎఫ్ జిల్లా అధ్యక్షుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజెఎఫ్, (టీబీజేఏ) జిల్లా అధ్యక్షులు వందనపు సామ్రాట్ గుప్తా,ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు వెలుగోటి శ్రీనివాస్, సహాయ కార్యదర్శి కుంభం రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

